News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :2 | ఖమ్మం | సోమవారం ఫిబ్రవరి 16, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ప్రజా తీర్పును అవమానించొద్దు

## 10 ఏండ్లు కూసోని తిన్నోళ్లకు ప్రజలు గుణపాఠం చెప్పిండ్రు

- ముున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం ఫలితాలు మాకే అనుకూలం
- గెలిస్తే ఉప్పొంగను.. ఓడిపోతే కుంగిపోను
- దళితుడిని అధ్యక్షా అని పిలిచేలా చేశా
- మేము సేవకులమే..పాలకులం కాదని ఎప్పుడో చెప్పిన
- రాష్ట్రంలోని అన్ని తండాలకు బీటీ రోడ్లు, సోలార్ పవర్ : సీఎం రేవంత్ రెడ్డి

- మిగతా2లో





ప్రజాకర్షక పథకాలకు

# తెరదించాం

- వ్యవస్థీకృత అంతరాలు సరిచేస్తున్నాం
- తదుపరి ప్రస్థానానికి కేంద్ర బడ్జెట్ ఊతం
- వికసిత భారత్‌కు ఇది పునాది
- వాణిజ్య ఒప్పందాలతో ఎగుమతులకు ఊపు
- తెలుగు రాష్ట్రాలకూ ప్రయోజనం చేకూర్చాం
- నా ఆలోచనలన్నీ దీర్ఘకాలిక దృష్టితోనే..
- 'పీటీఐ' ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోదీ



దిల్లీ: ఉత్పాదకతను పెంచేలా ఖర్చులు ఉండాలనేదే తమ సర్కారు నిర్ణయించుకున్న గీటు రాయి అని, అందుకే బడ్జెట్లో ప్రజాకర్షక పథకాల జోలికి వెళ్లలేదని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఉద్యోగావకాశాలకు, సుస్థిరాభివృద్ధికి ఊతమిచ్చేలా మౌలిక సదుపాయాలకు రికార్డుస్థాయిలో కేటాయింపులు చేశామని చెప్పారు. ఆదివారం పీటీఐ వార్తాసంస్థకు ఆయన ఈ మేరకు

- మిగతా2లో

## ఇదో ప్రచార ఎత్తుగడ: కాంగ్రెస్

ప్రధాని ఇంటర్వ్యూను ఓ ప్రచార ఎత్తుగడగా కాంగ్రెస్ కొట్టిపడేసింది. ఎంతో జాగ్రత్తగా సమాధానాలను రూపొందించారని, అమెరికా ముందు మోకరిల్లారనే విమర్శల్ని కప్పిపుచ్చుకునేందుకు తాపత్రయపడ్డారని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు.

## అందుకు ఓకే అయితే.. న్యూక్లియర్ డీల్‌కు రెడీ



అమెరికాతో చర్చలు కొనసాగుతున్న వేళ.. అణు ఒప్పందంపై రాజీకి వచ్చేందుకు ఇరాన్ సిద్ధమైంది. యూఎస్‌తో న్యూక్లియర్ డీల్ కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. అయితే, తమపై ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని షరతు పెట్టింది.

- మిగతా2లో

సింగరేణిలో కాంగ్రెస్ దోపిడీపై

## పోరాడుతూనే ఉంటాం

అందుకే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ప్రకటించాం

ఎందుకు వద్దనుకున్నారో వాళ్లకే తెలియాలి

సేవాలాల్ జయంతి వేడుకల్లో కేటీఆర్

- మిగతా2లో



సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీకి పాల్పడుతోం దని, దానిపై తమ పార్టీ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. సింగరేణిలో కాంగ్రెస్ దోపిడీని అడ్డుకునేందుకే కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతు ప్రకటించామని, కానీ వారిపై ఏమి ఒత్తిడి ఉందో.. ఎందుకు పొత్తు వద్దనుకుంటున్నారో వారికే తెలియాలని ఆయన అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన



## గ్రహాంతర జీవులు ఉన్నాయి.. కానీ: ఒబామా

అంతుచిక్కని రహస్యంగా మారిన గ్రహాంతరవాసులపై ఎన్నో ఊహాగానాలు వస్తుంటాయి. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువుల వంటి వాటితో అమెరికాలోని 'ఏరియా 51'కు బలమైన సంబంధాలున్నాయన్న ప్రచారమూ ఉంది. దీనిపై అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఓ పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏదో ఒక గ్రహంపై గ్రహాంతర వాసులు ఉండే విషయాన్ని తాను బలంగా

- మిగతా2లో

## వాణిజ్య ఒప్పందం పేరుతో భారత రైతులకు ద్రోహం

కేంద్రంపై రాహుల్ ధ్వజం

ప్రధాని మోదీకి 5 ప్రశ్నలు

దిల్లీ: అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేరుతో భారతీయ రైతులు మోసపో వడాన్ని కళ్లారా చూస్తున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యవసాయ సార్వభౌమత్వాన్ని రాజీ పడేలా చేస్తోందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది తాత్కాలిక అంశం కాదని,

- మిగతా2లో



## ఏప్రిల్ 1 నుంచి కొత్త రైల్వే జోన్?

3 డివిజన్లకు పరిమితం కానున్న ద.మ.రైల్వే

విశాఖపట్నం కేంద్రంగా ద.కోస్తా జోన్ కార్యకలాపాలు

దక్షిణమధ్య రైల్వే పునర్విభజన ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. కొత్త రైల్వే జోన్‌కు అపాయింటెడ్ డేను కేంద్ర ప్రభుత్వం తొందరలోనే ప్రకటించనున్నట్లు తెలిసింది. ఏప్రిల్ 1 నుంచి నూతన రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభింపజేయాలని రైల్వేశాఖ భావిస్తున్నట్లు ద.మ.రైల్వే వర్గాలకు సంకేతాలు

- మిగతా2లో



## గడ్డం, తలపై టోపీ ఉంటే శత్రువులా కనిపిస్తారా..?

మైనార్టీలపై దాడులను ప్రభుత్వాలు ఖండించాలి

ఎంఐఎం వ్యవస్థాపక దినోత్సవ సభలో అసదుద్దీన్ ఒవైసీ

రాజకీయంగా పునాదులు పటిష్ఠంగా నిర్మించుకుంటేనే హక్కుల సాధన సులువవుతుందని ఏఐఎం ఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మైనార్టీలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హింసాత్మక

- మిగతా2లో



# ప్రజాకర్షక పథకాలకు తెరదించాం

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. విదేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య, రక్షణ ఒప్పందాలు, సంస్కరణలవల్ల ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు, ప్రపంచవ్యాప్త అస్థిర పరిస్థితుల్లోనూ భారత్ వెలుగుతున్న తీరు.. తదితర అంశాలపై మోదీ సవివరంగా రాతపూర్వక సమాధానాలు ఇచ్చారు. “స్వల్పకాలిక ప్రజాకర్షక పథకాలను మేం ఉద్దేశపూర్వకంగానే పక్కనపెట్టాం. మునుపటి ప్రభుత్వాల హయాంలో నెలకొన్న వ్యవస్థీకృత అంతరాలను సరిచేయడంపై దృష్టి సారించాం. సాహసోపేత సంస్కరణలు చేపట్టాం. అభివృద్ధి చెందిన భారత్‌కు పునాదులు వేశాం. ఆ ప్రస్థానంలో తదుపరి స్థాయికి చేరేందుకు కొత్త బడ్జెట్ దోహదపడుతుంది. మా ప్రాధాన్యాలు, పాలనకు చక్కని ప్రతిబింబంలా బడ్జెట్ నిలుస్తోంది. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ పయనాన్ని ఇది వేగవంతం చేస్తుంది. మారిపోతున్న ప్రపంచంలో అవకాశాలను మన యువత అందిపుచ్చుకునేలా దీనిని రూపొందించాం. ‘ఇప్పుడు కాకుంటే, ఎప్పుడూ కాదు’ అనే బలవంతపు భావన నుంచి ఈ బడ్జెట్ రాలేదు. వికసిత దేశంగా ఎదగాలనే భారత్ ఆరాటానికి ప్రతీకగా ఇది రూపొందింది. ‘మేం సిద్ధం’ అనే భావన నుంచి ఇది వచ్చింది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా దేశ రక్షణ రంగాన్ని ఆధునికీకరించాల్సి ఉండటంతో దానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాం” అని మోదీ వివరించారు.

**విదేశీ పెట్టుబడిదారుల్లో పెరిగిన విశ్వాసం**

“భారత్‌లో ఇప్పుడు రాజకీయ సుస్థిరత ఉంది. అందుకే విదేశీ పెట్టుబడిదారులకు భారత మార్కెట్‌పై విశ్వాసం పెరుగుతోంది. చాలా దేశాలు మనతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. భారత్‌లో తయారీ రంగం, సేవా రంగం, ఎంఎస్ఎంఈ పరిశ్రమలు బలంగా ఉన్నందువల్లే ఇతర దేశాలతో సాధికారతతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపే స్థాయికి చేరాం. 38 దేశాలతో ఇప్పటికే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం. పెరుగుతున్న పెట్టుబడులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటివాటివల్ల వృద్ధి 7 శాతంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ఇలాంటి వ్యయం వల్ల దీర్ఘకాలికంగా ఆర్థిక వృద్ధికి ఎంతో ఊతం లభిస్తుంది. అందుకే ఈసారి వీటికి రూ.12.2 లక్షల కోట్లు కేటాయించాం. రైళ్లు, రహదారులు, విద్యుత్తు వంటి రంగాలపై ఎక్కువ ఖర్చు చేయనున్నాం. తాత్కాలిక ప్రజాకర్షణల ద్వారా కాకుండా ప్రజల జీవన నాణ్యతను పెంచి దేశాభివృద్ధిని వేగవంతం చేయాలనే మా సంకల్పాలను ఇవి చాటుతున్నాయి. భవిష్య తరాలను మదిలో పెట్టుకుని విప్లవాత్మక మార్పుల్ని తీసుకువస్తున్నాం. వేలల్లో విమానాలకు ఆర్డర్లు ఇచ్చాం. విమానాశ్రయాల్ని రెట్టింపు చేశాం. సరకు రవాణా నడవాలు, ఓడరేవులు, తీరప్రాంతాల అనుసంధానానికి పెద్దపీట వేశాం.

**యూపీయే పాలనలో ఆర్థిక అవ్యవస్థ**

కేంద్రంలో యూపీయే అధికారంలో ఉన్నప్పుడు ఆర్థిక అవ్యవస్థ కొనసాగింది. అందువల్లనే ఏ చర్చల్లోనూ విశ్వాసంతో ముందడుగు వేయలేకపోయేది. ఏ చర్చలూ కొలిక్కి వచ్చేవి కావు. ఇప్పుడు అనేక దేశాలు, కూటములతో వరస ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. త్వరలోనే మరో మూడు ఖరారు కానున్నాయి. సున్నా టారిఫ్‌తోనే ఎగుమతులు చేయగలుగుతున్నాం. ఇవన్నీ ఈమధ్య కుదిరినవే కావచ్చు. పోటీపడే దేశీయ పరిశ్రమ, విశ్వాసంతో కూడిన అడుగులతో చేస్తున్న ప్రయత్నాలకు తుది ఫలితం ఇవి. ఒక దశాబ్దం క్రితం మనం ఎక్కడున్నామో గుర్తుచేసుకోవాలి.

రాబోయే దశాబ్దికి మూడు ప్రాధాన్యాలు

సంస్థాగత సంస్కరణల్ని మరింతగా ముందుకు తీసుకువెళ్లడం, నవకల్పనల్ని బలోపేతం చేయడం, సులభతర పాలన.. రాబోయే దశాబ్దానికి ఈ మూడూ నా ప్రాధాన్యాలు. మేం చేపట్టిన సంస్కరణలు సామాన్యులకు ఎంతో లబ్ధి కలిగిస్తున్నాయి.

పాలనను సరళతరం చేయడం వల్ల ప్రజలు, వ్యాపారవేత్తలు సునాయాసంగా, విశ్వాసంతో పనులు చేసుకోగలుగుతారు. దళారుల ప్రమేయాన్ని తగ్గించగలిగాం. సంస్కరణలు అనగానే అది ఆర్థిక వ్యవస్థకు, పరిశ్రమలకు సంబంధించినవిగా అనుకుంటారు. సామాజిక రంగంలో సంస్కరణలూ ముఖ్యమే. జీఎస్టీ సంస్కరణలు దీనికి ఉదాహరణ. యూపీఐ చెల్లింపులు మరో మేలైన సంస్కరణ. రక్షణ రంగంలో పదేళ్లలో తెచ్చిన సంస్కరణలు ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో ఫలితాలనిచ్చాయి. కొత్త బడ్జెట్లోనూ రూ.7.85 లక్షల కోట్లను ఈ రంగానికి కేటాయించాలని ప్రతిపాదించాం. మునుపటి కంటే 15% కేటాయింపులు పెంచిన ఏకైక శాఖ ఇదే” అని మోదీ చెప్పారు.

# సింగరేణిలో కాంగ్రెస్ దోపిడీపై పోరాడుతూనే ఉంటాం

- మొదటి పేజి తరువాయి

సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ‘భాజపా, కాంగ్రెస్ రెండూ కలిసి సింగరేణి అక్రమాల్లో భాగస్వాములై సంస్థను నష్టపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయి. సీపీఐ, కాంగ్రెస్ ఇప్పటికే పొత్తులో ఉన్నాయి. కొత్తగూడెంలో మేయర్ పదవి పంచుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఏఐటీయూసీ వంటి సీపీఐ అనుబంధ సంస్థ ఈ పొత్తును ఎందుకు అంగీకరించిందో తెలియదు. దాని వెనుక ఏ ఒత్తిళ్లు పని చేశాయో నేను చెప్పలేను. ఎవరు కలిసి వచ్చినా.. రాకపోయినా సింగరేణి సంస్థ ప్రయోజనాలు, కార్మికుల హక్కుల కోసం గతంలో ఎలా పోరాడామో.. భవిష్యత్తులో కూడా అలాగే పోరాడుతాం. రాష్ట్రంలో దాదాపు 34 చోట్ల హంగ్ పరిస్థితులు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు అరాచకాలకు పాల్పడుతున్నారు. కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ఎత్తుకుపోవడం, పోలీసులను ఇంటింటికి పంపించడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలు కొనసాగుతున్నాయి. ‘మా తండాల్లో మా రాజ్యం’ ఉండాలన్న నినాదాన్ని కార్యరూపంలోకి తీసుకొచ్చి.. గిరిజనుల ఆత్మగౌరవానికి న్యాయం చేసిన నాయకుడు కేసీఆర్. గిరిజన, కోయ గూడేలు, లంబాడా తండాలకు ప్రాధాన్యం ఇస్తూ.. 3,146 కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి, వేల మంది గిరిజన యువతకు సర్పంచులు, వార్డు సభ్యులుగా అవకాశాలు కల్పించారు. దాదాపు 30 వేల మంది వార్డు సభ్యులు గిరిజన వర్గాల నుంచి ఎదిగారు. రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచి గిరిజన యువతకు మెరుగైన అవకాశాలు కల్పించాం. భారాస మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు అండగా నిలబడతాం” అని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, నాయకులు భుక్యా జాన్సన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం, తలపై టోపీ ఉంటే శత్రువులా కనిపిస్తారా..?

- మొదటి పేజి తరువాయి

చర్యలపై స్థానిక ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం పార్టీ 68వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత హైదరాబాద్ దారుస్సలాంలో భారీ సభ నిర్వహించారు. అసదుద్దీన్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, భాజపా కలిసి ముస్లిం మైనార్టీలపై దాడులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. మేడారం జాతరలో ఓ నిరుపేద ముస్లిం కోవా బన్ విక్రయిస్తుండగా.. కొందరు విద్రోహులు ఫుడ్ జిహాద్ పేరుతో దాడులకు పాల్పడ్డారని నిందించారు. వారిపై పోలీసులు కేసు నమోదు చేసి, చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలి. గడ్డం, తలపై టోపీతో కనిపిస్తే మతతత్వ శక్తులకు శత్రువులుగా కనిపిస్తారా..? అని ప్రశ్నించారు. ముస్లింలపై జరుగుతున్న దాడులను ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు. ఏప్రిల్, మే నెలలో తెలంగాణ, మహారాష్ట్రలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) జరగనుందని, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి అందులో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 70కి పైగా స్థానాల్లో గెలిపించారని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మహారాష్ట్ర, బిహార్, తెలంగాణల్లో ఇటీవల ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులను ఒవైసీ సన్మానించారు. ఈ సందర్భంగా పుల్వామా ఘటనలో వీరమరణం పొందిన సైనికులకు సభలో పాల్గొన్న అందరూ సెల్‌ఫోన్ టార్చ్‌లైట్లను ఆన్ చేసి నివాళు లర్పించారు.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త రైల్వే జోన్?

-మొదటిపేజీ తరువాయి

అందినట్లు సమాచారం. ఇది అమల్లోకి వస్తే ఆరు డివిజన్లతో సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న ద.మ.రైల్వే జోన్ సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్‌లకే పరిమితం అవుతుంది. మిగతా విజయవాడ, గుంటూరు, గుంతకల్లుతో పాటు తూర్పు కోస్తా జోన్‌లోని కొంతభాగంతో కలిపి కొత్తగా ఏర్పడే విశాఖపట్నం డివిజన్‌తో కలిపి దక్షిణ కోస్తా జోన్ ఏర్పాటవుతుంది.

**ఉన్న సమయం తక్కువే..**

కొత్త జోన్‌కు ఏప్రిల్ 1 అపాయింటెడ్ డే అంటే.. ఇంకా ఆరు వారాలే ఉంది. కొత్త జోన్ ప్రారంభానికి ఇంత తక్కువ సమయం సాంకేతికంగా సరిపోతుందా అన్న కోణంలోనూ రైల్వేబోర్డులో చర్చ జరిగినట్లు తెలిసింది. సాధ్యాసాధ్యాలపై కొద్దిరోజుల్లోనే స్పష్టత వస్తుందని.. నెలాఖరుకల్లా కొత్త జోన్ అపాయింటెడ్ డేపై నోటిఫికేషన్ రావచ్చంటూ ద.మ.రైల్వే ప్రధాన కార్యాలయం అధికారులు అంటున్నారు. డివిజన్ల వారీగా విభజన, సరిహద్దుల్లో మార్పులు చేర్పులు, ఆదాయ వ్యయాలు, రైళ్ల నిర్వహణ సహా పలు అంశాలతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రైల్వేబోర్డుకు తొమ్మిది నెలల క్రితమే చేరింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా రైల్వే జోన్ ఏర్పాటు చేయనున్నట్లు అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. నూతన జోన్‌కు కేంద్ర మంత్రివర్గం 2025 ఫిబ్రవరిలో ఆమోదం తెలిపింది. కొన్ని నెలల నుంచే కొత్త జోన్ జీఎం, విభాగాధిపతులను బోర్డు దశలవారీగా నియమిస్తోంది.

**మార్పులు చేర్పులు ఇవే..**

గుంతకల్లు డివిజన్‌లో ఉన్న రాయచూరు-వాడి 108 కి.మీ.ల సెక్షన్ సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌కు పరిమితం కానుంది. విష్ణుపురం-పగిడిపల్లి, విష్ణుపురం-జాన్‌పహాడ్ 142 కి.మీ.ల మార్గాలు ప్రస్తుతం గుంటూరు డివిజన్‌లో ఉండగా.. అవి సికింద్రాబాద్‌కు బదిలీ అవుతాయి. 46 కి.మీ.ల మోటుమర్రి-కొండపల్లి మార్గం సికింద్రాబాద్ నుంచి విజయవాడ డివిజన్ పరిధిలోకి వెళతాయి.

## ప్రజా తీర్పును అవమానించొద్దు

ప్రజాతీర్పును అవమానించేలా ఎవరూ మాట్లాడొద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి కేసీఆర్ తప్పాడని..‘ కానీ తాము అలా చేయలేదన్నారు. దళితుడిని స్పీకర్చేసి అధ్యక్షా అనే పిలిచేలా చేశామన్నారు. తాము ప్రజా సేవకులం మాత్రమేనని, పాలకులం కాదని ఎప్పుడో చెప్పానని గుర్తు చేశారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం.. ఓడిపోతే కుంగిపోవడం తనకు తెలియదన్నారు. రా ష్ట్రంలోని అన్ని తండాలకు బీటీ రోడ్లు, సోలార్ పవర్, స్కూళ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. చదువు, సంక్షేమానికి అన్ని విధాలా తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. బం జారాహిల్స్లో జరిగిన సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి మాట్లాడా రు. ‘మరో 4 నెలల్లో 20 ఏండ్ల ప్రజా జీవితం పూర్తి కానుంది. ప్రతి ఎన్నికల్లో బంజారాలు అండగా నిలిచారు. భూముల గురించి, తా త్కాలిక సంక్షేమం గురించి ఆలోచించకూడ దు. బాగా చదువుకుంటే మీ భవిష్యత్ తరాలు బాగుపడతాయి. పెండ్లికి పిల్ల, పిలగాన్ని ఇవ్వాలంటే రోడ్డు ఉండాలి. తెలంగాణలో ఉన్న అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని స్పెషల్ సీఎస్ ను ఆదేశిస్తున్న. అచ్చంపేటని యోజకవర్గంలో సోలార్ పవర్ స్కీమ్ లాంచ్ చేసాము . 15 శాతం ఎస్సీ జనాభా ఉంటే 30 శాతం పదవులు ఇచ్చాము. నలుగురు మంత్రులు, స్పీకర్ ఉన్నారు ‘అని అన్నారు. నేనే నే రాజు రాజు నేనే నేనే మంత్రి (నేనే సీఎం.. నేనేమున్సి పల్ మంత్రి మున్సిపల్ ఎన్నికలు కాబట్టి అలా అన్నాను) ఇది నా ఉద్దేశం. 10 ఏండ్ల తిన్న వాళ్లకు ప్రజలు గుణపాఠం చెప్పారు. గోర్లు, బర్లు ఇచ్చి అదే జీవితం గడపాలని బీఆర్ఎస్ నేతలు అనుకున్నారు. ఇప్పటికి ప్రజా తీర్పును ఒప్పుకోట్లేదు. మున్సిపల్ ఎన్నికలు ముందు ఓటు వేయాలని అడిగిన. 80 శాతం ఫలితాలు మా పార్టీకి అనుకూలంగా వచ్చాయి. వచ్చే 20 ఏండ్ల పేదలు కోసం పనిచేస్త‘ అని సీఎం రేవంత్రెడ్డి అన్నారు.

## గ్రహాంతర జీవులు ఉన్నాయి.. కానీ:

-మొదటిపేజీ తరువాయి

నమ్ముతున్నానని అన్నారు. కానీ.. ఏలియన్స్‌ను ఏరియా 51 (ఉాతీము 51)లో అమెరికా నిర్బంధించిందనే ఊహాగానాల్లో నిజం లేదని స్పష్టం చేశారు. దీనిని నిరూపించడానికి ఎటువంటి ఆధారాలు కూడా లేవన్నారు. దశాబ్దం క్రితం యూఎస్ ఎయిర్ ఫోర్స్ రీపర్ డ్రోన్లు సేకరించిన రాడార్ రికార్డింగ్‌లలో మధ్యప్రాచ్యంలోని కొన్ని ప్రాంతాలపై అసాధారణ జీవుల (ఉాశ్రీఱవఅం) ఉనికి కనిపించిందని పలు నివేదికలు సూచిస్తుండడంపై ఒబామా స్పందించారు. గ్రహాంతర వాసుల ఉనికికి సంబంధించిన పలు రికార్డులు అమెరికా ప్రభుత్వం దగ్గర ఉన్నట్లు తాను అధికారంలో ఉన్న సమయంలో కూడా సమాచారం లేదన్నారు.

**ఏమిటీ ఏరియా 51?**

అమెరికాలోని నెవాడలో ఉన్న ‘ఏరియా 51’ అత్యంత రహస్య ప్రాంతం. ఇక్కడ అమెరికా సైన్యం, శాస్త్రవేత్తలు ఆయుధాలు సహా పలు రకాల టెక్నాలజీలను పరీక్షిస్తారు. సైనిక శిక్షణ కూడా ఇస్తారు. ఈ స్థావరాన్ని 1955లో ఏర్పాటు చేశారు. నెవాడ ఎడారిలో 200 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఇది ఉంది. ఇక్కడ గతంలో లాక్‌హీడ్ మార్టిన్ యూ-2 నిఘా విమానాలను పరీక్షించారు. ఆ తర్వాత నుంచి పలు రహస్య ఫైటర్ జెట్ల పనితీరును ఇక్కడ అంచనా వేశారు. ఒకప్పుడు ఇక్కడ ఉపగ్రహ చిత్రాలు తీయడంపై నిషేధం ఉండేది. కానీ, ఇప్పుడు దానిని తొలగించారు.

# అందుకు ఓకే అయితే.. న్యూక్లియర్ డీల్‌కు రెడీ

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఇరాన్ మంత్రి మాజిద్ తఖ్తా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మాజిద్ మాట్లాడుతూ.. ఒప్పందం కుదుర్చుకోవడానికి బంతి అమెరికా కోర్టులోనే ఉందని వ్యాఖ్యానించారు. ‘ఆంక్షలను ఎత్తివేయడం గురించి మాట్లాడేందుకు వారు సిద్ధమైతే.. మా అణు కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం’ అని అన్నారు. అయితే, అన్ని ఆంక్షలు ఎత్తివేయాలా? లేదా పాక్షిక ఉపశమనం కోరుకుంటున్నారా? అనే విషయాన్ని ఆయన స్పష్టం చేయలేదు. ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో ఇరాన్ ఒప్పందానికి రాకపోతే.. సైనిక చర్యలకు దిగుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ద హెచ్చరికలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టెహ్రాన్ ప్రకటన కీలకంగా మారింది. అణు కార్యక్రమానికి సంబంధించి ఇరుదేశాల మధ్య ఒమన్ వేదికగా పరోక్ష చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఇవి సానుకూలంగా జరిగాయని మాజిద్ పేర్కొన్నారు. త్వరలోనే రెండో రౌండ్ చర్చలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

# వాణిజ్య ఒప్పందం పేరుతో భారత రైతులకు ద్రోహం

-మొదటిపేజీ తరువాయి

రైతుల భవిష్యత్తుకు సంబంధించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ‘ఎక్స్’ వేదికగా రాహుల్ 5 ప్రశ్నలు సంధించారు. డీడీజీ (డ్రైడ్ డిస్టిల్లర్స్ గ్రెయిన్స్) దిగుమతి చేసుకోవడం అంటే ఏమిటి? జన్యుమార్పిడి చేసిన (జీఎం) అమెరికన్ మొక్కజొన్న నుంచి తయారైన దాణాను భారతీయ పశువులకు తినిపించడమా? ఇది మన పాల ఉత్పత్తిని అమెరికా వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా?

జన్యుమార్పిడి చేసిన సోయాబీన్ నూనె దిగుమతికి అనుమతిస్తే.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌లతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న సోయాబీన్ రైతులపై ప్రభావం పడదా?

మీరు చెబుతున్న ఆ ‘అదనపు ఉత్పత్తులు’ అంటే ఏమిటి? కాలక్రమేణా పప్పుధాన్యాలతోపాటు ఇతర అమెరికన్ పంటల దిగుమతులకు ద్వారాలు తెరవడమేనా?

వాణిజ్యేతర అడ్డంకులను తొలగించడం అంటే జన్యుమార్పిడి పంటలపై భారత్ తన వైఖరిని మార్చడమా? ధాన్యం సేకరణను తగ్గించడం, కనీస మద్దతు ధర లేదా బోనస్‌లను తగ్గించడం వల్ల భవిష్యత్తులో భారత్ ఒత్తిడిని ఎదుర్కోదా?

ఒకసారి ద్వారాలు తెరిచిన తర్వాత వీటిలో మరిన్ని పంటలను చేర్చకుండా ఎలా ఆపగలం? వీటికి ఏమైనా రక్షణ చర్యలు ఉన్నాయా? లేదా ఇలాగే ప్రతి ఒప్పందంలో మరిన్ని పంటలను ఈ జాబితాలో చేరుస్తారా? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

ఇది ఆషామాషీ విషయం కాదని, రైతుల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని రాహుల్ పేర్కొన్నారు. భారత వ్యవసాయ రంగంపై మరో దేశం పట్టును సాధించేందుకు అనుమతి ఇస్తున్నామా? అని ఈ సందర్భంగా అనుమానం వ్యక్తంచేశారు.

# చదువే చెలిమి బాల్యవివాహానికి దూరం

- బాల్యవివాహం చేస్తే భవిష్యత్తు చీకటే
- అదనపు డిప్యూటీ కమిషనర్ ప్రసాదరావు

**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఫిబ్రవరి 15 2026:** పేదరికం, అజ్ఞానం, సామాజిక సంప్రదాయాలతో పోరాడి బాల్యవివాహాలకు ముగింపు పలకాలని అదనపు డిప్యూటీ కమిషనర్ (లా అండ్ ఆర్డర్) ప్రసాదరావు పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటినరీ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎన్ఎస్సి క్యాంపులో నిర్వహించిన “బాల్ వివాహ ముక్త్ భారత్ రథయాత్ర” ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

జీవితంలో స్థిరపడిన తరువాతనే వివాహం చేసుకోవాలని, అందుకు చదువే ఏకైక మార్గమని ఆయన పేర్కొన్నారు. బాల్యవివాహాల వల్ల విద్యకు అంతరాయం కలగడంతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, శారీరకమానసికంగా సిద్ధంగా లేని వయసులో గర్భధారణ అనేక అనర్థాలకు దారితీస్తుందని తెలిపారు. విద్య లేకపోవడం వలన ఉపాధి అవకాశాలు తగ్గి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు.

పిల్లలు తల్లిదండ్రులతో నిరంతరం తమ చదువు, భవిష్యత్తు విషయాలపై చర్చించాలని సూచించారు. బాలికలు భారం కాదని, వారి విద్య, అభివృద్ధికి తల్లిదండ్రులు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. బాల్యవివాహాల నిరోధానికి 2006 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, 2030 నాటికి ఖమ్మం జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని వెల్లడించారు.

బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై లైంగిక దాడులు, అక్రమ రవాణా వంటి సమస్యల నిర్మూలనకు వివిధ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యను ప్రోత్సహించడం ద్వారా బాలల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి.ఎస్.ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యపేట జిల్లాలలో బాల్యవివాహాల నిర్మూలన కోసం అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 21 మండలాలలో ఈ రథయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించనున్నట్లు చెప్పారు.






అనంతరం ముఖ్య అతిథి ప్రసాదరావు రథయాత్రను ప్రారంభించి బాల్యవివాహాల నిర్మూలనపై ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ ప్రతినిధులు పిఎస్ఎస్ హరి ప్రసాదరావు,వాణి,కోఆర్డినేటర్లు కే శ్రీనివాస్,వి రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి,ఫిజికల్ డైరెక్టర్ సత్య స్వరూపిణి,టీం సభ్యులు రాందాస్ రవిచంద్ర,రవీంద్ర,భాస్కర్,మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# నేడు శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు

- గురవాయిగూడెం సర్పంచ్ భిక్షం నాయక్...



**సికె న్యూస్ ప్రతినిధి :**కూసుమంచి మండలంలోని ఆయా గిరిజన గ్రామంలో తాండలో ప్రజలందరికీ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన గురవాయిగూడెం సర్పంచ్ బానోతు భిక్షంనాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.... సేవాలాల్ మహారాజ్ జయంతి ఎంతో ఘనంగా భక్తి శ్రద్ధ తో నిర్వహించుకోవాలని కూసుమంచి మండలంలోని పలు గిరిజన తండాల్లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.

# ఖేలో ఇండియా రగ్బీ సౌత్ జోన్ పోటీలకు మెదక్ జిల్లా నుండి 8 మంది క్రీడాకారిణిలు ఎంపిక




**ఫిబ్రవరి 15 (సి కే న్యూస్)** చేగుంట / సికింద్రాబాద్ లోని జింఖాన గ్రౌండ్ లో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో మెదక్ జిల్లా క్రీడాకారిణిలు మంచి ప్రతిభ చూపి 8 మంది క్రీడాకారిణిలు సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యారని మెదక్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కరణం గణేష్ రవికుమార్,మల్లీశ్వరి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఎంపికైన క్రీడాకారిణిలు సబ్ జూనియర్ విభాగంలో మూడవత్ కల్పన,తేజవత్ ఇందిరా,అజ్మీరా ప్రణవి,పనుగోత్ శ్రీలక్ష్మి,జూనియర్ విభాగంలో సగ్గిడి నవ్యశ్రీ,,సీనియర్ విభాగంలో బల్పటి అనిత, తారవత్ నిఖిత ఎంపికయ్యారని,ఎంపికైన వీరందరూ ఈ నెల 21,22 తేదీలలో తమిళనాడు రాష్ట్రం చెన్నైలోనీ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా టీం కోచ్ లు గా మహేష్,రంగీలా, కావేరి వ్యవహరించారని వారు తెలిపారు,వీరి ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# జవహర్ నగర్ లో ఘనంగా శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలు



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ లో ఘనంగా సేవలాల్ సమితి ఆధ్వర్యంలో సేవలాల్ మహారాజ్ జయంతి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని డీజే ఆట పాటలతో భారీ ర్యాలీ ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా జవహర్ నగర్ సేవాలాల్ సమితి అధ్యక్షుడు ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడిగా బంజారుల జాతిపితగా భావిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బంజారా అధ్యక్షులు ఆంగోత్ రవి నాయక్, ఉపాధ్యక్షులు ఆర్ రాజు నాయక్, ఎల్ రాము లాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి ఎం చందు నాయక్, ఏం రాజు నాయక్, సంయుక్త కార్యదర్శి ఆర్ శ్రీను నాయక్, ఏ రవీందర్ నాయక్, బి రవీందర్ నాయక్, కోశాధికారి కే చందు నాయక్, ఉమ్మడి కార్యదర్శి బి రెడ్యానాయక్, జే రమేష్ నాయక్, దర్గయ్య నాయక్, సలహాదారులు సక్రు నాయక్ దశరథ్ నాయక్, చందు నాయక్,రెడ్యా నాయక్, కే సంగ్యా నాయక్ ఎల్ రామ నాయక్, ఎల్ లక్ష్మ నాయక్ బి శ్రీను నాయక్, పి గోపాల్ నాయక్, రమేష్ రాథోడ్, వెంకటేష్ రాథోడ్, గోవిందు చౌహాన్, శంకర్ చోహన్, ఆర్కే సుభాష్, డి శ్రీను నాయక్, ఎల్ రవి నాయక్, ఎం మాన్య నాయక్, డి లక్ష్మణ్ నాయక్, బాదావత్ హనుమంతు, గుగులోతు బాలు నాయక్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సంగం భీమ లింగేశ్వర స్వామి దగ్గర వైభవంగా శివపార్వతుల కళ్యాణం మహోత్సవం.

ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 15.**వలిగొండ మండలం పరిధిలోని సంగెం గ్రామంలో మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీ భవాని సంగమహేశ్వర స్వామి ఆలయంలో కమిటీ చైర్మన్ వెల్దుర్తి గిరీధరాచారి సర్పంచ్ తాండూరి లలిత లింగస్వామి ధర్మకర్తల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు హర హర మహాదేవ శంభో అంటూ ఆలయం మారుమోగింది అనంతరం భీమలింగం వద్ద శ్రీ భీమలింగేశ్వరునికి పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీసర రాంరెడ్డి నోములజంగారెడ్డి వరికుప్పల మల్లేశం మంద నరసింహ కందుల తానేష గౌడ్ యాదగిరి గ్రామ నాయకులు భక్తులు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం మహోత్సవం.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 15.**వలిగొండ మండలం పరిధిలోని సంగెం గ్రామంలో మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీ భవాని సంగమహేశ్వర స్వామి ఆలయంలో కమిటీ చైర్మన్ వెల్దుర్తి గిరీధరాచారి సర్పంచ్ తాండూరి లలిత లింగస్వామి ధర్మకర్తల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు హర హర మహాదేవ శంభో అంటూ ఆలయం మారుమోగింది అనంతరం భీమలింగం వద్ద శ్రీ భీమలింగేశ్వరునికి పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీసర రాంరెడ్డి నోములజంగారెడ్డి వరికుప్పల మల్లేశం మంద నరసింహ కందుల తానేష గౌడ్ యాదగిరి గ్రామ నాయకులు భక్తులు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు ఆదర్శమూర్తికి దక్కిన అరుదైన గౌరవం





**సీకే న్యూస్ ఫిబ్రవరి 15 ఆదివారం ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆదర్శమూర్తికి జాతీయస్థాయిలో ఎస్సీ ఎస్టీ బీసీ కమిషన్ చైర్మన్ గా స్థానిక గురువుకు అరుదైన గౌరవం దక్కడం గర్వించదగ్గ విషయమని సెయింట్ అంతోని వారి దేవాలయం విచారణ గురువు ఫాదర్ జోజి బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పునీత అంతోని ఆలయ ప్రాంగణంలో పత్రిక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు.వరంగల్ మీత్రాసనంలోని ధర్మసాగర్ గ్రామ ముద్దుబిడ్డ ఏలూరు పీఠాధిపతులు పొలిమేర జయ రావుకి లీయోజాన్ పోపు కతోలిక సంస్థలో పేద, బీద, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను గుర్తించి, జాతీయస్థాయిలో ఎస్సీ ఎస్టీ బీసీ జాతీయ చైర్మన్ నియమించడం హర్షనీయమన్నారు.ఇది రీతిలో హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు పూల అంతోని భారతదేశ పీఠాధిపతులుగా సారధిగా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వీరి ఇరువురి భారతదేశంలోని ఆర్.సి.యం సంస్థ విశ్వాసులందరికీ మరెన్నో సేవలు చేసేందుకు మంచి ఆయురారోగ్యాలను ప్రసాదించచలని,ప్రజలందకి ఆయన ఆశీస్సులు అందించే విధంగా ఆ దేవాది దేవుడు ఇరువురిని మరింతగా వాడుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా వారికి మటవాసులు, సంఘస్తులు,సంఘ పెద్దలు,గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు ఆయనను అభినందించి,పుష్ప మాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కీర్తిశేషులు గంగారపు ఆదాం పేరున స్థాపించిన జి ఏ ఎస్ ఎఫ్ ఫౌండేషన్ ను గృహాన్ని సందర్శించి వారి కుమారున్ని గంగారపు ఆడెం చేస్తున్న సేవలకు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో గురువులు మాచర్ల నవీన్, మారేపల్లి ప్రవీణ్ కుమార్, గ్రామ సర్పంచి మాచర్ల జ్యోతి ఏలియా,సంఘ పెద్దలు పొలిమేర చిరంజీవి,గంగారపు సుధాకర్, మాచర్ల ప్రవీణ్, నక్క సుధాకర్, కొట్టే శ్రీనివాస్,నక్క కరుణాకర్,కొట్టే గణేష్, పొలిమేర రాజన్ బాబు,కొట్టే యాదగిరి, కొట్టే రాజు,ఉపదేశి గంగారపు కమలాకర్, విశ్వాసులు పొలిమేర గోపాల్, ఇసంపల్లి రమేష్,ఏసేబు తదితరులు పాల్గొన్నారు.

# మోతి గ్రామంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,**బూర్గంపాడు మండలం మోతి గ్రామంలోని శివాలయంలో మహా శివరాత్రి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, రుద్రపారాయణాలు నిర్వహించి శివయ్యకు విశేష పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఆలయం వద్ద మాజీ జెడ్పిటిసి కామారెడ్డి శ్రీలత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ దంపతులు కూడా కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మరియు సిబ్బంది పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా ఆలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, వేలాదిమంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల



భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తి భావంతో శివనామస్మరణ చేశారు.

మహా శివరాత్రి సందర్భంగా మోతి గ్రామం భక్తుల రద్దీతో కళకళలాడింది.

## చింతకానిమండలం సమీపంలోని వల్లపురం గ్రామంలో మహాశివరాత్రి తిరణాలు ఘనంగా నిర్వహించారు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని వల్లాపురం గ్రామ సమీపములోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం మహాశివరాత్రి తిరణాలు ఘనంగా నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చుతూ.. భక్తులకు కొంగుబంగారాన్ని అందిస్తున్న మహాశివుడి మహాశివరాత్రి పర్వదినాన హర హర మహాదేవ.. అంటూ శ్రీ మల్లికార్జున స్వామిని భక్తిప్రపత్తులతో కొలిచేందుకు భక్తులు.. చిన్నా, పెద్ద అందరూ ఆలయాలకు క్యూ కట్టారు. ఈ తిరణాలకి చింతకాని, బోనకల్, ముదిగొండ మండల వారు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అంట్లు తీర్చుకొనినది తీరాల్లో భక్తుల పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. మల్లిఖార్జున స్వామివారి దర్శనం చేసుకుని స్వామి వారి ఆశీర్వాదం పొందారు ఈ మహాశివరాత్రి ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు అన్ని రకాల వసతులు, భద్రత ఏర్పాట్లు కల్పించారు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాలు, ఊరేగింపు తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించి పోలీస్ బందోబస్తు పకడ్బందీగా నిర్వహించి వచ్చేభక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ఖమ్మం నుండి 30 మంది మహిళలు 20 మంది పురుషులు వచ్చిన భక్తులకు క్యూ లైన్ లో స్వామివారి ఆశీర్వాదం, ప్రసాదం పొందేలా ప్రతి ఒక్కరుకి ఉచిత సేవలు అందజేశారు, ఈ కార్యక్రమంలోవాడేలక్ష్మి, అనురాధ, వల్లభనేని వెంకటేశ్వర్లు, నరసింహారావు, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పోలీస్ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు







## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన తిమ్మినేని పాలెం గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం తిమ్మినేనిపాలెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 10వ తారీఖు నుంచి ముదిగొండ బోనకల్ చింతకాని 3 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ థండర్స్ మరియు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఐపీఎల్ మ్యాచ్ నిర్వహించినట్లే జాతీయ జెండా మధ్యలో ఉంచి ఇరుజట్లు కూడా జాతి ఫ్లాగ్స్ పట్టుకొని జాతీయ గీతాన్ని పాడి మ్యాచి నిర్వహించడం జరిగింది.

22 టీంలు క్రికెట్ టోర్నమెంట్ ఆడగా నాలుగు రోజులు హోరాహోరీగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు కొమ్ము ప్రభు అందజేశారు...మొదటి బహుమతి... కొమ్ము ప్రభు తిమ్మినేనిపాలెం సర్పంచ్..15116.. రెండవ బహుమతి.. చెరుకూరి ఆదినారాయణ సీతారామమ్మ గార్ల జ్ఞాపకార్థంగా వారి కుమారులు చెరుకూరి నాగేశ్వరరావు వెంకటేశ్వరరావు ..13116.. మూడవ బహుమతిగా.. కూచిపూడి బుచ్చిబాబు .. తిమ్మినేనిపాలెం ఉపసర్పంచ్... 10.116. అందించడం జరిగింది..... తిమ్మినేనిపాలెంలో క్రికెట్ నిర్వహించిన టోర్నమెంట్ సభ్యులందరూ కూడా.. గ్రామ పెద్దల సహకారంతో టోర్నమెంటు చాలా హ్యాపీగా ముగించడం... డిస్ట్రిబ్యూట్ ప్రైస్ డిస్ట్రిబ్యూట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా... తిమ్మినేనిపాలెం సర్పంచ్ కొమ్ము ప్రభు ఉప సర్పంచ్ బుచ్చిబాబు మరియు గతంలో హెచ్ఎం చేసిన లక్ష్మీనారాయణ ... మరియు అంబేద్కర్ స్వచ్ఛంద సేవ అధ్యక్షులు అంబేద్కర్ నాగరాజు మరి అదే విధంగా నాలుగు రోజులు ఎంపైర్ కూడా వ్యవహరించడం... మరియు తిమ్మినేనిపాలెం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది..

కమిటీ సభ్యుల్ని గ్రామ పెద్దలు, అంబేద్కర్ నాగరాజు కలిసి సీల్డ్ ను మెడలో వేసి కమిటీని సత్కరించి ప్రతి ఒక్కరికి సన్మానించడం మరియు అంబేద్కర్ నాగరాజుకి సాల్వాతో సత్కరించి,నూతన వస్త్రాలు అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కమిటీ సభ్యులు సభ్యులు ఐక్యంగా ఉండి ఏంతో ఘనంగా జరిగినందుకు గ్రామ ప్రజలకి యూత్ సభ్యులకి కృతజ్ఞతలు తెలిపారు

## బంజారా వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి వేడుకలు




**సీ కే న్యూస్** కుషాయిగూడ డివిజన్లోని కృష్ణన్ రెడ్డి నగర్ బంజారా కాలనీలో బంజారా వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287 వ జయంతి వేడుకలు ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ గారు ముఖ్య అతిథులుగా హాజరై,శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, బంజారా సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.బంజారా వంశంలో ధైర్యం, సాహసం కలిగించి, ఆధ్యాత్మిక కిరణాలు ప్రసరింప చేయడానికి జన్మించిన మహనీయుడు సంత్ సేవాలాల్.1739లో రాయలు ఏలిన రాయల సీమలో గుత్తి లో అవతరించిన వర ప్రసాదం సేవాలాల్.

సప్త మాతృకల ఆశీస్సులతో దివ్య తేజమై వెలిగిన శక్తి పుంజం సంత్ సేవాలాల్ గారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీ విఠల్ నాయక్ గారు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ గారు.ఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్ అనే ఆలోచన తోప్రజలనుఏకం.చేశారన్నారు.విద్య, ఉద్యోగ,సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని,పూర్వీజులు అందించిన విలువలు, సంప్రదాయం మరిచిపోవద్దని చాటిన మహాత్ముడన్నారు.

12 ఏళ్ల వయస్సు లో భృగరాజు గురువు సమక్షంలో దీక్ష పొంది,జంతుబలులను నిరసించి, అమ్మవారికి పొంగలిని నైవేద్యం పెట్టి, భక్తి సాగరంలోమునిగాడు.తినడానికి తిండి లేకున్నా ధర్మాన్ని వదలక, సబ్లీ పూజ, హోలీ సంప్రదాయ పండుగలతో ప్రజల్లో ధార్మిక భావన పెంచి,భక్తి మార్గం లో నడవాలని ప్రజలకు బోధించాడన్నారు.ఆధ్యాత్మిక చైతన్యంతో నిండి,విలువలు విద్యను ఆర్జించి, నాగరికతతో జీవిస్తూ,ఇతర మతాల్లోకి చేరకుండా,తన ధర్మాన్ని కాపాడుకోవటం అనే సూత్రాలతో ఉద్యమించిన సంత్ సేవాలాల్ మహారాష్ట్ర లో సమాధి పొంది, సేవా నిరతి ని, ఆధ్యాత్మిక చింతనను, భగవత్ తత్వాన్ని పంచిన ఈయన, అందరికిమార్గదర్శకుడన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సాయిలు గారు,కానిస్టేబుల్ జైపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ టిల్లు యాదవ్, మూర్తుజా, ప్రకాష్ రెడ్డి, జై, హీరాలల్ నాయక్ గార్లు మరియు బంజారా వెల్ఫేర్ యూత్ నాయకులు గుగులోత్ వెంకటేష్, శేఖర్,జి శంకర్, సురేష్, వినోద్,డి మల్లేష్, జి కుమార్,పి ప్రశాంత్,ఎల్ రమేష్, జే.జయిల్ సింగ్,బి రాజేందర్,ఈ రాజేష్, ఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఫిబ్రవరి 15,** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన ఐదుగురు కార్పొరేటర్లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. మంత్రి పొంగులేటి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో 1వ డివిజన్ కార్పొరేటర్ సీరపు సుగుణ, 13వ డివిజన్ కార్పొరేటర్ తలుగు శాంతా, 34వ డివిజన్ కార్పొరేటర్ బట్టు విజయలక్ష్మి, 42వ డివిజన్ కార్పొరేటర్ దున్నపోతుల మణి, 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్ ఉన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ం

## మహాశివరాత్రి నాటి గోదావరి హారతిని తనివి తీర వీక్షించి జన్మ ధన్యం...

### శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో దామోదర్ రావు...





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,** దేవతలు తేజస్స్వరూపులని, వాళ్ళవి తేజోమయ దేహాలని, అందువల్ల వారికి హారతి రూపంలో తేజస్సుని సమర్పించడం ఎంతో ప్రీతికరమని, గంగానది గంగామాత దేవత కాబట్టి ఆమెకు గంగా హారతి ఇచ్చే సంప్రదాయం కాశీ క్షేత్రంలో విశేషంగా ఉందనీ, అదే పద్ధతిలో గోదావరీమాత కూడా దేవతా స్వరూపిణి కాబట్టి ఆమెకు కూడా హారతి రూపంలో విశిష్ట సేవను అందించాలని సంకల్పించడం ప్రశంసించదగ్గ విషయమని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో దామోదర్ రావు అన్నారు.

ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలం లోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదిహారతి కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాయోధ్య భద్రాద్రి యందు ధర్మ స్వరూపుడైన శ్రీరామచంద్రుడు కొలువై ఉన్న ఆభద్రాద్రి యందలి గోదావరికి హారతి ఇవ్వటం ఎంతో విశేషమని, దానిని దర్శించిన వారి పుణ్య భాగ్యం అనంతమని, అటువంటి మహత్తర హారతి శివరాత్రితో కలిసి రావటం ఎంతో విశేషమని, దానిని దర్శించిన వారికి అదృష్టం వర్ణింప లేనిదని, శివరాత్రి, నిత్య శివరాత్రి, పక్షశివరాత్రి ,మాస శివరాత్రి, మహాశివరాత్రి అని నాలుగు విధాలుగా ఉంటుందని, అందులో జన్మకో శివరాత్రి అనిపించుకునే మహాశివరాత్రి నాటి మహాదేవుని సేవ చాలా గొప్పదని, పరమశివుని అనుగ్రహాన్ని పొందటానికి ఇంతకు మించిన అవకాశం లేదని, గౌతమ మహాముని తపశ్శక్తి వల్ల పరమశివుని జటాజూటమునుండి వెలువడినదే గౌతమి అంటే గోదావరి అని, తనను లోకమునకు అనుగ్రహించిన పరమశివుని మహాపర్వం మహాశివరాత్రి శివ పూజతో బాటు తనకు హారతి ఇస్తే గోదావరి మాత పరమానంద భరితురాలవుతుందని, అలా పరమశివుని యొక్క ,గోదావరీ మాత యొక్క, సీతారాముల యొక్క అనుగ్రహ భాగ్యాన్ని అందరూ పొందటం కోసం సమర్పించే మహాశివరాత్రి నాటి గోదావరి హారతిని తనివి తీర వీక్షించి జన్మ ధన్యం చేసుకోవాలని ఆయన అన్నారు.

అనంతరం భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామవజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం, అలాగే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేశ విదేశాల నుండే కాక ఇతర జిల్లాల నుండి మరియు భద్రాచలం పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో నదిహారతి కార్యక్రమములో పాల్గొని భక్తి భావంతో ఉప్పొంగిపోతున్నారని అన్నారు.

అనంతరం పురోహితులు

గోదావరి హారతి విశేషాలను మరియు మహాశివరాత్రి పర్వదినానికి సంబంధించిన విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులనే సృష్టింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణ అర్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యములో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు.

అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి నోముల అనంతరెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, అనిత, సాయి కిరణ్ రెడ్డి, పులుసు సత్యమ్మ, సత్తిరాజు నాగ కుమారి, సాయి ఊహశ్రీ, బిందు మాధవి, నరసింహారావు, రాణి, పవన్ కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు.


ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సామెత శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజ్ ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భద్రాచలం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి.

- భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 15,** భద్రాచలం మండల ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, రేపు అనగా ది.16.02.2026 సోమవారం నాడు ఉదయం గం. 10:30 ని. ల నుండి మధ్యాహ్నం 1.00 గం. ల వరకు తహశీల్దార్ కార్యాలయం, భద్రాచలం నందు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమమునకు అన్ని శాఖల మండలా ధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు, ఇట్టి కార్యక్రమమునందు మీ యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అందుకు ప్రజలందరూ తప్పనిసరిగా ఈ



ప్రజావాణికి వచ్చి దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలుపుతూమండల ప్రజలు ఇట్టి అవకాశమును సద్వినియోగ పరచుకొనవలసినదిగా ఆయన కోరారు.

## నేరేడ శివయ్య సన్నిధిలో డిప్యూటీ సీఎం భట్టి దంపతుల ప్రత్యేక పూజలు..

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులు ఆదివారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరేడ గ్రామంలో పర్యటించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో వెలసిన శివాలయాన్ని సందర్శించిన ఆయనకు స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

భక్తిశ్రద్ధలతో శివార్చన

ఆలయానికి చేరుకున్న భట్టి విక్రమార్క దంపతులకు ఆలయ పండితులు, నిర్వాహకులు పూర్ణకుంభంతో వేద మంత్రోచ్చారణల మధ్య సాదర స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో శివపార్వతులకు దంపతులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీల ప్రారంభం

ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. మైదానంలోకి వెళ్లిన భట్టి, ఇరు రాష్ట్రాల క్రీడాకారులను వ్యక్తిగతంగా పరిచయం చేసుకుని, వారిని అభినందించారు. స్వయంగా టాస్ వేసి క్రీడలను ప్రారంభించిన ఆయన, యువతలో క్రీడా స్ఫూర్తిని నింపారు. ఆట ప్రారంభమైన తర్వాత భట్టి విక్రమార్క దంపతులు కాసేపు అక్కడే ఉండి ఎంతో ఆసక్తిగా, సరదాగా కబడ్డీ పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు మరియు భారీ సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పలు శివాలయాలో పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:** మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గం లోని ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని సహస్ర రామలింగేశ్వర స్వామి దేవాలయం మరియు మీర్పేట్ హెచ్ బి కాలనీ లోని కైలాషగిరి మల్లికార్జునస్వామిదేవాలయం,లోస్థానిక.కాంగ్రెస్,నాయకులతో కలిసి,ప్రత్యేక పూజలో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి గారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి గారు, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, ఈవో శ్రీనివాస్,అంజిరెడ్డి సీతారాం రెడ్డి ,విటల్ నాయక్ ,పెద్ది నాగరాజ్ ,పాకాలరాజు ,అల్లురయ్య,పెద్దిశ్రీనివాస్,అజీజ్,భూపాల్ రెడ్డి,టిల్లుయాదవ్,నరసింహ, శ్రీకాంత్ రెడ్డి,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,లింగంవెంకట్రావు ,అనిల్,ఉష,భవాని,సునీత,రాణి మీర్పేట్ ఎస్ బి కాలనీ అధ్యక్షులు పోలేపకాఅంజయ్యగారు,శ్రీనివాస్,ముదిరాజ్,మల్లికార్జున్,ఉదయ్ కిరణ్,సమ్మయ్య,అనిల్ గుప్తా,సురేష్,గౌడ్,జెమిని,రాజేష్,నవీన్,నిక్కిగౌడ్,రమేష్,సురేష్,సునీత,రాజేశ్వరి,ప్రణీత్ రెడ్డి,ఉపేందర్,రెడ్డి,యాదయ్య,ప్రభాకర్,శివ గుప్తా,దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు